నేడు ఉచిత వైద్య శిబిరం

అల్వాల్‌: భారతరత్న అటల్‌ బిహారి వాజ్‌పేయ్‌ జయంతి సందర్భంగా నేరేడ్‌మెట్‌ వాజ్‌పేయ్‌ నగర్‌లో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కన్వీనర్‌ గోపు రమణారెడ్డి తెలిపారు. ఓపెన్‌ ఎన్జీవో, పీఎంబీజేఏకేఎస్‌ ఆధ్వర్యంలో అమీర్‌పేట్‌ ఆస్టర్‌ప్రైమ్‌ ఆస్పత్రి సహకారంతో బుధవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ శిబిరం ఉంటుందని, ఈ శిబిరానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వివరించారు. స్థానికులు శిబిరానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నారాయణదాసు



రామంతాపూర్‌: తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రామంతాపూర్‌కు చెందిన ఉలుకొండ నారాయణదాసు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్షులు రాజ్‌కుమార్‌ ఆయనకు మంగళవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం



బిషప్‌ బక్క ఏలియా

గౌతంనగర్‌: నేషనల్‌ క్రిస్టియన్‌ కౌన్సిల్‌ తెలంగాణ రాష్ట్ర గవర్నెన్స్‌ వింగ్‌ ఉపాధ్యక్షులుగా గౌతంనగర్‌కు చెందిన బిషప్‌ బక్క ఏలియా నియమితులయ్యారు. ఈ మేరకు కౌన్సిల్‌ వ్యవస్థాపక అధ్యక్షులు శామ్‌పాల్‌ మంగళవారం ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు.

వెండి కిరీటం బహూకరణ



కిరీటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్‌ శాంతి

మల్లాపూర్‌: నాచారంలోని పోలేరమ్మ దేవాలయంలో నూతనంగా ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహానికి 63 తులాల వెండి కిరీటాన్ని నాచారం డివిజన్‌ కార్పొరేటర్‌ శాంతిసాయిజెన్‌శేఖర్‌ దంపతులు ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేసి అలంకరించారు. మహంకాళి సహిత మహకాళ్వేశ్వర్‌ స్వామి దేవాలయ ప్రధాన పూజారి నరసింహమూర్తి, పోలేరమ్మ ఆలయ అర్చకులు పవన్‌కుమార్‌, శర్మ, ఆలయ చైర్మన్‌ ప్రసాద్‌, శివరాంప్రసాద్‌, అధ్యక్షులు గౌడెల్లి సావిత్రి, ఈశ్వర్‌, రాఘవేంద్రం బీఆర్‌ఎస్‌ నేతలు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు సౌకర్యాలు కల్పించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఉర్సు నిర్వాహక కమిటీ సభ్యులు

మౌలాలి: మౌలాలి గుట్టపై వచ్చేనెల 13 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న ఉర్సు ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి కోరారు. లైటింగ్‌, నీటి సౌకర్యం, మెడికల్‌ ఎమర్జెన్సీ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉర్సు నిర్వాహక కమిటీ ఇన్‌చార్జి సయీద్‌, రజాఅలీ, భాగ్యానంద్‌రావు, ఉస్మాన్‌, సంతోష్‌నాయుడు, నవాబ్‌, మారుతీప్రసాద్‌ తదితరులున్నారు.

పాస్టర్లకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా: ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ సామరస్య విలువలు కలిగి ఉండాలని ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. క్రిస్మస్‌ సందర్భంగా మంగళవారం ఏఎస్‌రావునగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బీఎల్‌ఆర్‌ చారిటబుల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి మనిషిలో ప్రేమ, క్షమాగుణం పెంపొందాలనే క్రీస్తు ఆలోచన విధానం నిత్యం ఆచరణీయమన్నారు. ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

ట్రా‘ఫికర్‌’!

- రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌ రద్దీ
- నిత్యం నరకం అనుభవిస్తున్న వాహనదారులు
- విస్తరణకు నోచుకోని రహదారులు



ఎన్నికల ప్రచారంలో మెట్రో హామీ..

కాప్రా: నగర శివారు ప్రాంతమైన కాప్రా, ఏఎస్‌రావునగర్‌, చర్లపల్లి సహా ఇతర ప్రాంతాల్లో లక్షల్లో జనాభా నివాసం ఉంటున్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌ రద్దీతో పాటు చిరువ్యాపారులు, వ్యాపార సముదాయాల ఎదుట వాహనాల పార్కింగ్‌తో ట్రాఫిక్‌ సమస్య మరింత పెరుగుతోంది.

రద్దీతో ఇబ్బంది..

ఈ ప్రాంతం నుంచి నిత్యం వందలు, వేల సంఖ్యలో హైదరాబాద్‌ ప్రధాన నగరానికి రాకపోకలు సాగిస్తుంటారు. హైటెక్‌సిటీతో పాటు మాదాపూర్‌, సికింద్రాబాద్‌, పంజాగుట్ట, అమీర్‌పేట్‌ వంటి ప్రాంతాలకు ఉద్యోగ, ఉపాధికోసం నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఆయా ప్రాంతాలను కలుపుతూ ఈసీఐఎల్‌ ప్రాంతానికి మెట్రోసేవలు విస్తరించాలని ఇక్కడి ప్రజలు ఎప్పటి నుంచో విజ్ఞప్తులు వస్తున్నాయి.

ఈ ప్రాంతంలో మెట్రో మార్గం వస్తే చాలా వరకు ప్రజల ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు ట్రాఫిక్‌ సమస్య కూడా తగ్గే అవకాశం ఉంది. గత ఎన్నికల ప్రచారంలో నాయకులు మెట్రోసేవలను ఈసీఐఎల్‌కు విస్తరిస్తామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్‌ కూడా ఈసీఐఎల్‌లో ప్రచారంలో మెట్రో సేవలు విస్తరిస్తామన్నారు.

ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి..

ఈసీఐఎల్‌కు మెట్రో సేవలు తీసుకొచ్చేలా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రయత్నించాలని ప్రజలు డిమాండ్‌ చేస్తున్నారు. ఈ అంశంపై అసెంబ్లీ సమావేశాల్లో మెట్రో అంశంపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడతారని ప్రజలు ఆశించారు. కానీ కొన్ని సమస్యలు సభ దృష్టికి తీసుకొచ్చినా, మెట్రో సేవలపై మాట్లాడలేదని వాపోతున్నారు.

ఫ్లై ఓవర్ల ప్రతిపాదనలు..

ఈసీఐఎల్‌, రాధిక, ఏఎస్‌రావునగర్‌తో పాటు కుషాయిగూడ, చక్రిపురం ప్రధాన చౌరస్తాలు రద్దీగా మారాయి. ఈ ప్రాంతాల్లో సిగ్నళ్ల వద్ద గంటల తరబడి వాహనదారులు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఫ్లై ఓవర్లు నిర్మిస్తే ట్రాఫిక్‌ సమస్య తగ్గుతుంది.

ఫుట్‌ ఓవర్‌ బ్రిడ్జిపై..

ఫుట్‌ ఓవర్‌బ్రిడ్జ్‌, ఫుట్‌పాత్‌లు లేకపోవడంతో రోడ్డు దాటే పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫుట్‌ ఓవర్‌ బ్రిడ్జ్‌లతో పాటు వ్యాపార సముదాయాల ఎదుట అక్రమపార్కింగ్‌లపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఏఎస్‌రావునగర్‌, ఈసీఐఎల్‌ తదితర ప్రాంతాలు రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు. కాగా దీనికనుగుణంగా రవాణా వ్యవస్థ కూడా మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంతంలోనే చిన్న తరహా పరిశ్రమలతో పాటు జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. కానీ అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఈసీఐఎల్‌, మౌలాలీ వద్ద..

కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్‌: కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌ పథకాలు పేదలపాలిట వరమని ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్‌ జీహెచ్‌ఎంసీ సర్కిల్‌ కార్యాలయంలో మంగళవారం ఉప్పల్‌ మండల పరిధిలో దాదాపుగా 160 మంది లబ్ధిదారులకు రూ. కోటి 60 లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌ చెక్కులను కార్పొరేటర్లు బన్నాల గీతాప్రవీణ్‌, మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, శాంతి, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్‌లతో కలిసి పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్‌ ఇచ్చిన హామీ ప్రకారం కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తహసీల్దార్‌ వాణిరెడ్డి, బీఆర్‌ఎస్‌ నేతలు సాయిజెన్‌శేఖర్‌, బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్‌ పాల్గొన్నారు.

ఘనంగా గ్రాండ్‌ క్రిస్మస్‌ వేడుకలు



క్రిస్మస్‌ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్‌ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్‌ పరిధిలో గ్రాండ్‌ క్రిస్మస్‌ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీచర్స్‌ కాలనీ, విఘ్నేశ్వర డబుల్‌ బెడ్రూం వద్ద నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్‌ బొంతు శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌ చేసి ప్రార్థనల్లో పాల్గొని క్రిస్మస్‌ శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్‌ మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ నాగిళ్ల బాల్‌రెడ్డి, పాస్టర్‌ పాల్‌, రాజుగౌడ్‌, ముత్యాలు, మహిపాల్‌రెడ్డి, బిక్షపతి, సుధాకర్‌, వెంకట్‌రెడ్డి, నజీర్‌, కృష్ణ, అరుణ, మున్ని తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌ విజయపురి కాలనీ బబుల్స్‌ పాఠశాలలో..

ఉప్పల్‌: విజయపురికాలనీలో బుబుల్స్‌ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం చిన్నారులు క్రిస్మస్‌ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్‌ కరస్పాండెంట్‌ శ్రీనివాస్‌గౌడ్‌, ప్రిన్సిపాల్‌ చందన పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి

మల్లాపూర్‌: నాచారం డివిజన్‌కు చెందిన ఆటో యూనియన్‌ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌ పార్టీలో చేరారు. వీరికి ఉప్పల్‌ నియోజకవర్గ కాంగ్రెస్‌ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ పార్టీపై నమ్మకంతో పెద్దసంఖ్యలో బీఆర్‌ఎస్‌, అనుబంధ సంఘాల నేతలు చేరుతున్నారన్నారు. బీఆర్‌ఎస్‌, వివిధ పార్టీల నేతలు కాంగ్రెస్‌ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నాచారం డివిజన్‌ కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్‌ తదితరులున్నారు.

ముగిసిన గుండం వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

అల్వాల్‌: టెంపుల్‌ అల్వాల్‌లోని శ్రీ గుండం బాలాజీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. మంగళవారం స్వామివారికి హవనము, పూర్ణాహుతి, అవబృథోత్సవం, అన్నప్రసాద వితరణ నిర్వహించి సాయంత్రం పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి చేసినట్లు వంశపారపర్య ధర్మకర్తలు పరాంకుశం మాధవాచార్యులు, ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు తెలిపారు. వేణు, శ్రీధర్‌, లక్ష్మీనారాయణ, రామానుంజయ్య, జయరాములు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పూర్ణాహుతిలో పాల్గొన్న అర్చకులు

గణిత పితామహుడికి ఘన నివాళి

మల్లాపూర్‌: నాచారం డక్కన్‌ స్ప్రింగ్స్‌ గ్లోబల్‌ స్కూల్‌లో గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్‌ జయంతిని ఘనంగా నిర్వహించారు. రామానుజన్‌ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్‌ సుమామీనన్‌ పూలమాలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్‌ మాట్లాడుతూ.. విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకుని జీవితంలో రాణించాలని సూచించారు. శ్రీనివాసరామానుజన్‌ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని గణితంలో రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మేనేజింగ్‌ డైరెక్టర్‌ నవీన్‌కుమార్‌, కిషోర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



నివాళులర్పించిన అధ్యాపకులు, విద్యార్థులు

‘అమిత్‌షాను బర్తరఫ్‌ చేయాలి’



ఉప్పల్‌ రింగ్‌రోడ్డులో..



ఈసీఐఎల్‌ చౌరస్తాలో నిరసన చేస్తున్న సీపీఐ, ఏఐవైఎఫ్‌ నేతలు

కుషాయిగూడ: పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వీఎస్‌. బోస్‌ ఆరోపించారు. మంగళవారం సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌ చౌరస్తాలో అంబేద్కర్‌ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి అంబేద్కర్‌ను కించపరిచేలా మాట్లాడిన అమిత్‌షాను ప్రధాని సమర్థించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్‌ చేశారు. సీపీఐ మేడ్చల్‌ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్‌రావు, ఏఐవైఎఫ్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర, మేడ్చల్‌ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్‌, నారా నర్సింహ్మ, శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

ఉప్పల్‌: మేడ్చల్‌ జిల్లా బీఎస్పీ ఆధ్వర్యంలో ఉప్పల్‌లో అమిత్‌షాకు వ్యతిరేకంగా భారీ నిరసన చేపట్టారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనితారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బానోతు రవీందర్‌లు మాట్లాడుతూ.. చట్టసభల్లో ఉన్న కేంద్ర మంత్రి అమిత్‌షా భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్‌ చేశారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



పనులను పరిశీలిస్తున్న మేయర్‌ అజయ్‌యాదవ్‌

బోడుప్పల్‌: అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని బోడుప్పల్‌ మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్‌ అన్నారు. 8,9వ డివిజన్ల పరిధిలో జరుగుతున్న డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవలకాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల ఫలాలను ప్రజలకు అందేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్పొరేటర్లు సీసా వెంకటేశ్‌గౌడ్‌, మోదుగు లావణ్య శేఖర్‌రెడ్డి, సుమన్‌నాయక్‌, నేతలు పులకండ్ల జంగారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ అభివృద్ధి పనుల పరిశీలన



మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్‌లో మురుగునీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని కార్పొరేటర్‌ శ్రవణ్‌ అన్నారు. ఓల్డ్‌ నేరెడ్‌మెట్‌లో పాత పైపులైన్ల స్థానంలో నూతన పైపులైన్ల పనులను ఆయన ప్రారంభించారు. కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. పాత పైపులైన్లు సరిగ్గా లేకపోవడంతో వర్షపునీరు సాఫీగా వెళ్లే అవకాశం లేకుండా పోయిందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటంతోనే కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. మురళిగౌడ్‌, నందు, రవి పాల్గొన్నారు.

◆ స్థానిక సమస్యలు పరిష్కరించాలి



అల్వాల్‌: మచ్చబొల్లారం డివిజన్‌ పరిధిలోని సాయిసూర్యకాలనీ, లక్ష్మీనగర్‌ కాలనీల సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌ రాజ్‌జితేంద్రనాథ్‌ కాలనీల అసోసియేషన్‌ వాసులతో కలిసి కూకట్‌పల్లి జోనల్‌ కమిషనర్‌ అపూర్వచౌహాన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్ల ఆంక్షలు, గ్రేవ్‌యార్డులు, పార్కులు, ట్రాన్స్‌ఫార్మర్‌ వంటి అంశాలపై చర్చించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో కాలనీలో పర్యటించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు.

◆ మెసేజ్‌ వచ్చింది.. డబ్బు పోయింది !

ఉప్పల్‌: ఓ యువతి బ్యాంక్‌ ఖాతాలో ఉన్న నగదును కేటుగాళ్లు విత్‌డ్రా చేసిన ఘటన ఉప్పల్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఉప్పల్‌ విజయపురికాలనీకి చెందిన రాపోటు నవనీత స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తుంది. కాగా మంగళవారం మధ్యాహ్నం 2.30 సమయంలో బ్యాంక్‌ ఖాతా నుంచి రూ. 50,000 విత్‌డ్రా అయినట్లు మేసేజ్‌ వచ్చింది. అప్రమత్తం అయ్యేలోగా సెల్‌ఫోన్‌ పనిచేయకుండా పోయిందని, మరి కొద్దిసేపట్లోనే రూ.50,000 డెబిట్‌ అయినట్లు మరో మేసేజ్‌ రాగా.. బాధితురాలు ఉప్పల్‌ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరింది. ఈ మేరకు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

◆ మహిళాభవన్‌ భూమిని పరిరక్షించండి

కుషాయిగూడ: మహిళాభవన్‌ను నిర్మించాల్సిన ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని చూస్తున్న వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మీర్‌పేట్‌, హెచ్‌బీకాలనీ డివిజన్‌, కైలాసగిరిలో ప్రభుత్వ స్థలమని ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి స్థలాన్ని కబ్జా చేసేందుకు యతిస్తున్నారని, కాలనీవాసులు కార్పొరేటర్‌ ప్రభుదాస్‌తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు.




నేడు నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జయగిరి లక్ష్మీనర్సింహస్వామి

గౌతంనగర్‌: డివిజన్‌ పరిధిలోని స్వయంభు శ్రీజయగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రమాదేవి ప్రకటించారు. నేడు సుదర్శనహోమం, గురువారం స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

రూ. 2.36 కోట్లతో అభివృద్ధి పనులు



మేడిపల్లి: రూ.2 కోట్ల 36 లక్షలతో చేపట్టే డ్రైనేజీ, సీసీరోడ్డు పనులకు మంగళవారం ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేయర్‌ అమర్‌సింగ్‌లు శంకుస్థాపన చేశారు. డిప్యూటీ మేయర్‌ కుర్ర శివకుమార్‌గౌడ్‌, కమిషనర్‌ త్రిలేశ్వర్‌రావు, డీఈ సాయినాథ్‌గౌడ్‌, కార్పొరేటర్లు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి





సీఎం రిలీఫ్‌ ఫండ్‌ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్‌: గౌతంనగర్‌ డివిజన్‌కు చెందిన వసుంధర, బాలనర్సింహులుకు సీఎం రిలీఫ్‌ఫండ్‌ నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న వారు సీఎం రిలీఫ్‌ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీఆర్‌ఎస్‌ నేతలు మేకల రాముయాదవ్‌, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్‌ పరిధిలో కృపా కాంప్లెక్స్‌కు చెందిన సాయిరాంకు రూ. 43,500, ఓల్డ్‌ మల్కాజిగిరికి చెందిన లక్ష్మీనరసమ్మకు రూ. 44,000, సీతారాంనగర్‌కు చెందిన ప్రణయ్‌సాగర్‌కు రూ.15,500 మంజూరు కాగా ఎమ్మెల్యే అందజేశారు. మాజీ కార్పొరేటర్‌ జగదీష్‌గౌడ్‌, సతీష్‌, జనార్దన్‌ పాల్గొన్నారు

మౌలాలి: వినాయక్‌నగర్‌ డివిజన్‌కు చెందిన నరసింహులుకు రూ.60 వేలు, లక్ష్మమ్మకు రూ.60 వేలు, వీర బ్రహ్మచారికి రూ.60 వేల చెక్కులు మంజూరయ్యాయి. నాయకులు రమేష్‌, సుజాత పాల్గొన్నారు.

బోడుప్పల్‌: సీఎం రిలీఫ్‌ఫండ్‌ చెక్కులను టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్‌ బాధితులకు అందజేశారు. మేడ్చల్‌కు చెందిన రమ్యారెడ్డికి రూ.60,000 మహేశ్వరికి రూ.27,000, మూడు చింతలపల్లికి చెందిన సింగం అనసూయకు రూ.60,000, జగదీశ్వర్‌కు రూ. 39,000 చెక్కులను అందజేశారు. కాంగ్రెస్‌ పార్టీ పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.





సీఎం రిలీఫ్‌ ఫండ్‌ చెక్కులను పంపిణీ చేస్తున్న వజ్రేష్‌యాదవ్‌